సామాన్యుడి ఆయుధం

# తెలంగాణ ప్రభ

బుధవారం, మే 01, 2024

డిజిటల్



2 లో..

# పదిలోనూ సత్తాచాటిన బాలికలు

## తెలంగాణ పదో తరగతి ఫలితాలు విడుదల

- ఉత్తీర్ణులైన 91.31 శాతం మంది విద్యార్థులు
- బాలుర ఉత్తీర్ణత: 89.42 శాతం
- బాలికల ఉత్తీర్ణత: 93.23 శాతం
- పరీక్షలకు 5.05 లక్షల మంది విద్యార్థుల హాజరు

రిపోర్టర్లు కావలెను

సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయ గలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి 'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక' ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, నిజామాబాద్ జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజక వర్గాల వారీగా ఆర్సీలు కావలెను

మెదక్ ఉమ్మడి జిల్లా..

ఆందోల్, గజ్వేల్, జహీరాబాద్, దుబ్బాక, నర్సాపూర్, నారాయణ్‌ఖేడ్, పటాన్‌చెరు, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట నియోజకవర్గాలకు ఆర్సీలు కావలెను

ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి

సెల్: 99854 44342



*తెలంగాణ ప్రభ, జయశంకర్ భూపాలపల్లి :* ప్రధాని నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చాక కర్ణాటకకు చెంబు, ఆంధ్రప్రదేశ్‌కు మట్టి, చెంబు నీళ్లు, తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. తెలంగాణకు ఈ గుడ్డు ఇచ్చినందుకు బీజేపీకి ఓటు వేయాలా? అని ప్రశ్నించారు. మంగళవారం ఆయన భూపాలపల్లి జనజాతర సభలో మాట్లాడుతూ... అమిత్ షాను కేసీఆర్ ఆవహించినట్లున్నారని ఎద్దేవా చేశారు. వరంగల్ కు ఔటర్ రింగ్ రోడ్డు, ఎయిర్ పోర్టు రాకుండా ప్రధాని మోదీ అడ్డుకున్నారని ఆరోపించారు. హామీల గురించి అడిగితే తనపై అక్రమ కేసులు పెట్టాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్రలు చేస్తోందని ఆరోపించారు. రిజర్వేషన్ల రద్దు కోసమే బీజేపీ 400 సీట్లలో గెలిపించాలని అడుగు తోందన్నారు. రాముడి పేరు చెప్పి బీజేపీ ఓట్లు అడుగుతోందన్నారు. సాధారణంగా సీతారాముల కల్యాణం చేసిన తర్వాత అక్షితలు ఇస్తారని, కానీ కల్యాణం జరగకముందే బీజేపీ నేతలు ఇక్కడ అక్షితలు పంచారని మండిపడ్డారు. రాముడిని బీజేపీ అవమానించిందన్నారు. తామంతా రాముని భక్తులమేనని స్పష్టం చేశారు. తమకంటే గొప్ప హిందువులు ఉన్నారా? అని ప్రశ్నించారు. హిందువులను తాము ఓటు బ్యాంకులాగా ఉపయోగించుకునేది లేదన్నారు.

# మోదీ తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చారు

- భూపాలపల్లి జనజాతర సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- హామీల గురించి అడిగితే తనపై అక్రమ కేసులు పెట్టాలని చూస్తున్నారని ఆవేదన
- ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్రలు చేస్తోందని ఆరోపణ
- రిజర్వేషన్ల రద్దు కోసమే బీజేపీ 400 సీట్లలో గెలిపించాలని అడుగుతోంది

# పదిలోనూ సత్తాచాటిన బాలికలు

## తెలంగాణ పదో తరగతి ఫలితాలు విడుదల

- ఉత్తీర్ణులైన 91.31 శాతం మంది విద్యార్థులు
- బాలుర ఉత్తీర్ణత: 89.42 శాతం
- బాలికల ఉత్తీర్ణత: 93.23 శాతం
- పరీక్షలకు 5.05 లక్షల మంది విద్యార్థుల హాజరు

**తెలంగాణ ప్రభ, హైదరాబాద్ :** తెలంగాణ పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. మంగళవారం ఉదయం 11 గంటలకు బషీర్‌బాగ్‌లోని ఎస్సీఈఆర్టీ కార్యాలయంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం పది ఫలితాలను విడుదల చేశారు. టెన్త్ ఫలితాల్లో 91.31 ఉత్తీర్ణత శాతం నమోదైంది. బాలికలు 93.23 శాతం ఉత్తీర్ణత, బాలురు 89.42 శాతం ఉత్తీర్ణత సాధించారు. 3,927 స్కూల్స్‌లో 100 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఆరు స్కూల్స్‌లో జీరో ఉత్తీర్ణత శాతం నమోదైంది. గతేడాది 89.60 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఈ ఏడాది 91.31 శాతానికి పెరిగింది. మొత్తం 5,05,813 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 4,91,862 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. ఈ ఏడాది టెన్త్ వార్షిక పరీక్షలను మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు నిర్వహించారు. వీటికి 5,08, 385 విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 2,57,952 మంది బాలురు, 2,50,433 మంది బాలికలు ఉన్నారు.




### జూన్ 3 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు..

రాష్ట్రంలో పదో తరగతి ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో 91.31 శాత్తం ఉత్తీర్ణత సాధించారు. గతేడాది 89.60 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఈ ఏడాది మొత్తం 5,05,813 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 4,91,862 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. అయితే టెన్త్ ఫెయిలైన విద్యార్థులకు జూన్ 3వ తేదీ నుంచి 13వ తేదీ వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ కొనసాగనుంది. ఫెయిలైన విద్యార్థులు సంబంధిత పాఠశాలల్లో మే 16వ తేదీ లోపు పరీక్ష ఫీజు చెల్లించాలి. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు 15 రోజుల పాటు అవకాశం కల్పించారు. రీకౌంటింగ్‌కు రూ. 500, రీవెరిఫికేషన్‌కు రూ. 1000 చెల్లించాల్సి ఉంటుంది.



### నిర్మల్ జిల్లా ఫస్ట్.. వికారాబాద్ లాస్ట్..

టెన్త్ ఫలితాల్లో నిర్మల్ జిల్లా 99.05 శాతంతో ప్రథమ స్థానంలో నిలవగా, 65.10 శాతంతో వికారాబాద్ జిల్లా చివరి స్థానంలో నిలిచింది. సిద్దిపేట 98.65 శాతంతో రెండో స్థానంలో, రాజన్న సిరిసిల్ల జిల్లా 98.27 శాతంతో మూడు స్థానంలో నిలిచింది. బాలికలు 93.23 శాతం ఉత్తీర్ణత, బాలురు 89.42 శాతం ఉత్తీర్ణత సాధించారు. 3,927 స్కూల్స్‌లో 100 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఆరు స్కూల్స్‌లో జీరో ఉత్తీర్ణత శాతం నమోదైంది.




## పది ఫలితాల్లో వికసించిన కుసుమ రామయ్య కుసుమాలు

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించి సిరిసిల్లలోని కుసుమ రామయ్య బాలుర ఉన్నత పాఠశాల చరిత్రను తిరగరాసింది. పదో తరగతి వార్షిక పరీక్షకు 110 విద్యార్థులు హాజరు కాగా, అందరూ ఉత్తీర్ణత సాధించారు. గడిచిన 15 ఎండ్లలో 100% ఉత్తీర్ణత సాధించడం ఇదే మొదటిసారి. ప్రతి సంవత్సరం దాదాపుగా 100 నుంచి 200 మంది విద్యార్థులు పరీక్ష రాయగా ఎప్పుడు కూడా 100% ఉత్తీర్ణత సాధించలేదు. ఈసారి 110 మంది విద్యార్థులకు గాను అందరూ ఉత్తీర్ణత సాధించారు. ఓ నవ్యశ్రీ, కే అక్షయ, ఏ అభిషేక్, ఏ నందిని 9.8 జీపీఏ సాధించారు. సిహెచ్ చక్రధర్, టి సందీప్, పి అక్షయ, కే అఖిల్, వై దినేష్, ఎస్ తేజస్విని 9.7 జీపీఏ సాధించగా, వి లోకేశ్వర్, కే అక్షయ 9.5.జీపీఏ సాధించారు. 9 జీపీఏకి పైగా 30 మంది విద్యార్థులు సాధించారు. దీంతో ఉపాధ్యాయులను విద్యార్థుల తల్లిదండ్రులు, మండల ప్రముఖులు అభినందించారు.


అభిషేక్ 9.8జీపీఏ


నందిని 9.8జీపీఏ


నవ్య 9.8జీపీఏ


అక్షయ 9.8జీపీఏ

## అనుష్కకు 10/10

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** పదో తరగతి ఫలితాల్లో ఆక్స్‌ఫోర్డ్ సైనిక్ హై స్కూల్ విద్యార్థులు సత్తా చాటా రు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల ప్రేర ణతో ఉత్తమ ఫలితాలు నమోదు చేశారు. అత్యధిక గ్రే డులు సాధించి అందరితో 'ఔరా' అనిపించారు. ఆక్స్‌ఫోర్డ్ సైనిక్ హైస్కూల్ లో చిలుక సత్యనారాయణ కావ్య దంపతులకు చెందిన అనుష్క అనే విద్యార్థిని 10 జీపీఏకు అత్యధికంగా 10 జీపీఏ పాయింట్లు సాధించి ప్రతిభ చాటింది. 10 జీపీఏ సాధించిన విద్యార్థిని అనుష్కను రాజన్న సిరిసిల్ల జిల్లా డిఈఓ రమేష్ కుమార్ తో పాటు కరస్పాండెంట్ చిలుక కిరణ్ కుమార్, ప్రిన్సిపాల్ చిలుక పావని, ఉపాధ్యాయులు అభినందించారు.


అక్షయ 10 జీపీఏ

## పది ఫలితాల్లో సిద్ధార్థ జయకేతనం

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** ఇటీవల వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు జయకేతనం ఎగుర వేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థుల వివరాలను మంగళవారం సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ నాగుల సంతోష్ వెల్లడించారు. ఏం బ్రాహ్మణి 10/10 జీపీఏ, ఎం భవాని 10/10 జీపీఏ, కే కోమలి 10/10 జీపీఏ, ఆర్ ప్రశాంతి 10/10 జీపీఏ, ఎం భవాని 10/10 జీపీఏ, సాధించినట్లు తెలిపారు. 9.8 జిపిఎస్ సాధించిన విద్యార్థులు 11 మంది, 9.7 జిపిఏ సాధించిన విద్యార్థులు 13 మంది, 9.5 జిపిఎస్ సాధించినవారు 13 మంది ఉన్నారని అన్నారు. పరీక్షకు హాజరైన వందమంది విద్యార్థుల్లో 9.0 ఆపై జీపీఏలు సాధించినవారు 67 మంది ఉన్నారని మొత్తంగా 100% ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బీజు, మార్టిన్, సుధాకర్, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## పదిలో వివేకానంద విజయకేతనం

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** స్థానిక అశో కనగర్ లోని వివేకానంద విద్యా నికేతన్ హై స్కూల్ లో మంగళ ప్రకటించిన 10వ, తరగతి-2024 ఫలితాల్లో ఇద్దరు విద్యార్థుల 10జి.పి ఏ సాధించి 100శాతం రిజల్ట్స నమోదయ్యాయి. ఈ ఫలితాలోని మా చిన్నారులు 10.జీపీఏ వి.అమూల్య, బి. పరిమల్, 9.7 జీపీఏ బి. శ్రీనేహ, ఎస్.సంధ్య, బి.ప్రణవి, భరత్, 9.5 జీపీఏ అభినవ్, వి.వరుణ్, విష్ణువర్ధన్, 9.2 జీపీఏ కె.హర్షిణి,వి. రిక్షిత్ 7.8 జీపీఏ నిహారిక సాధించి 100శాతం రిజల్ట్స సాధించారు. ఈ కార్యక్రమంలో మా చిన్నారుల ను పాఠశాల యాజమాన్యం, కరస్పాండెంట్ దిడ్డి శ్రీనివాస్ ప్రిన్సిపల్, బుచ్చారావు, మహేందర్‌రెడ్డి ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు హాజరై చిన్నారుల ను అభినందించారు.



# పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ
# ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి

**నిజామాబాద్ పార్లమెంట్ సాధారణ పరిశీలకురాలు అలిస్ వాజ్అర్**



**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం సాధారణ పరిశీలకురాలు అలిస్ వాజ్ అర్ అన్నారు. మంగళవారం కోరుట్ల, జగిత్యాల శాసనసభ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలు, రిసెప్షన్ అండ్ డిస్ట్రిబ్యుషన్ కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని కోరుట్ల, జగిత్యాల శాసన సభ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం ఏర్పాట్లు చేపట్టాలని ఆమె అన్నారు. కోరుట్ల నియోజకవర్గం పరిధిలోని ఎస్.ఎఫ్.ఎస్. హైస్కూల్ లో ఏర్పాటు చేసిన ఈ.వి.ఎం. స్ట్రాంగ్ రూమ్ లను రిసెప్షన్ అండ్ డిస్ట్రిబ్యుషన్ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని 5 పోలింగ్ కేంద్రాలను, పైడి మడుగు గ్రామీణ ప్రాంతంలోని పోలింగ్ కేంద్రాలను, కోరుట్ల పట్టణంలోని గౌతమ్ హై స్కూల్, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలోని పోలింగ్ కేంద్రాలను ఆర్డిఒ ఆనంద్ కుమార్ తో కలిసి పరిశీలించారు. నిర్వహణకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. అనంతరం జగిత్యాల గ్రామీణ మండలం చలిగల్ ప్రభుత్వ ప్రైమరీ స్కూల్, జిల్లా పరిషత్ హై స్కూల లలోని పోలింగ్ కేంద్రాలను ఆర్డిఒ పి. మధు సుధన్ తో కలిసి పరిశీలించారు. జగిత్యాల పట్టణంలోని మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ అండ్ డిస్ట్రిబ్యుషన్ కేంద్రాన్ని, కమిషనింగ్ హాల్ ను పరిశీలకురాలు పరిశీలించారు. ఈ కార్యక్రమాలలో ఆమె వెంట సంబంధిత ఆర్డిఒలు, తహసీల్దార్లు కిషన్, రాంమోహన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## బీజేపీలోకి వలసల జోరు

**ఎంపీ బండి సంజయ్ సమక్షంలో చేరికలు**

**తెలంగాణ ప్రభ (ఇల్లంతకుంట) :** ఇల్లంతకుంట మండలం నుంచి బీజేపిలో కి వలసల జోరు బీజేపి ఎంపి అభ్యర్థి బండిసంజయ్ సమక్షంలో బీజేపి లో చేరిన సోమారంపేట సర్పంచ్ కాసం శ్రీనివాస్ రెడ్డి, రామోజీపేట సర్పంచ్ మేఘలవ్వ మోండయ్య ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి, మానకొండూరు అసెంబ్లీ కో కన్వీనర్ బత్తిని స్వామి, మండల ప్రధాన కార్యదర్శి తిప్పారపు శ్రావణ్, యువ మోర్చా మండల అధ్యక్షుడు వజ్జ పెల్లి శ్రీకాంత్, ఇల్లంతకుంట మండలం మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు చల్ల నారాయణ, గూడెపుపల్లె మాజీ సర్పంచ్ గట్ల మల్లారెడ్డి, చిక్కుడువాని పల్లె మాజీ సర్పంచ్ లాల, రాధారమేష్, బీజేపీ సీనియర్ నాయకులు అమ్ముల అశోక్, దేశెట్టి శ్రీనివాస్, దుద్దెడ రాజు, నాగ సముద్రాల సంతోష్, చల్ల రాజు, మ్యక శీను తదితరులు పాల్గొన్నారు.



## మీకోసం పోరాడే పార్టీకి అండగా ఉండండి

**కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్**

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మెట్‌పల్లి పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ మాట్లాడుతూ అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు ఇబ్బందులు తప్పవని, ఇప్పటికే కరెంట్ సమస్య, త్రాగు,సాగు నీరు సమస్య వచ్చిందని, భవిష్యత్ లో కాంగ్రెస్ అసమర్థ విధానాలతో మరిన్ని సమస్యలు తప్పవని అందుకే ప్రజలకోసం ఉద్యమించే బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు అండగా ఉండాలని పట్టణ ప్రజలను, వ్యాపారులను ఆయన కోరారు.

## లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపుకై ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆదేశాల మేరకు ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ 2,3వ డివిజన్ లో ఇంటింటి ప్రచారంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్ బాలాజీ నాయక్, పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్క్ వాకర్స్ ఇంటింటి ప్రచారంలో పాల్గొని బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి ఎంపి అభ్యర్థి రాగిడీ లక్ష్మారెడ్డి ని మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రవి కంత్, చంద్రగిరి సతీష్, సంద్ర వెంకటేష్, ఎన్ఎంసి మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, నాయకులు సాంబశివా రెడ్డి, గోపాల్ కృష్ణ ముదిరాజ్,అజయ్ చౌదరి, స్వామి, దశరథ్, దివాకర్ రెడ్డి, గౌస్, డివిజన్ అధ్యక్షులు యాదగిరి గౌడ్, ఆవుల ఎల్లయ్య, మురళి యాదవ్, బిక్షపతి, స్టాలిన్ రెడ్డి, ముత్యాలు,బైండ్ల నగేష్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు లలిత రెడ్డి, స్వర్ణ కుమారి, శిల్ప, కృష్ణ మంజరి, సంధ్య రాణి, మేఘన ,స్థానిక నాయకులు కృష్ణ, రవీందర్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి, బలరాం అభిషేక్, శ్రీనివాస్ రెడ్డి, మల్లారెడ్డి మహేష్,కేశవ్,సత్య, ఆంజనేయులు,సునీల్ శ్రీనివాస్, అంజిరెడ్డి మహిళలు స్థానిక కాలనీ వాసులు, అభిమానులు, యువకులు మెహబూబ్, ప్రవీణ్, ఉమా శంకర్, సందీప్ మార్నింగ్ వాకర్, అసోసియేషన్ సభ్యులు, స్థానికులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





## వెలిచాలను గెలిపిచండి

**గ్రామాల్లో కాంగ్రెస్ నాయకుల ప్రచారం**

**తెలంగాణ ప్రభ (ఇల్లంతకుంట ) :** ఇల్లంతకుంట మండలంలోని గాలిపల్లి గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపు కోసం గ్రామాల్లో ఉన్న ప్రజలను, ఉపాధి హామీ కూలీలను కలిసి కాంగ్రెస్ పార్టీ చేతు గుర్తుకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా రాఘవ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 6 గ్యారంటీలను అమలు చేస్తామని ఆరోజు ప్రచారంలో చెప్పి ఈరోజు అమలు చేస్తున్నాం ప్రజలందరి ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు గా కవ్వంపల్లి సత్యనారాయణ, గెలుపొందిన 100 రోజుల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,నాయకత్వంలో ఆరు గ్యారెంటీలో భాగంగా 5 గ్యారెంటీలను అమలు చేయడం జరిగింది. ఎన్నికలు కోడ్ తరువాత మరో గ్యారంటీ అయినా 2లక్షల రైతు రుణమాఫీ అమలు చేయడం జరుగుతుందన్నారు. కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా వెలిచాల రాజేందర్ రావు చేతు గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుల వెంకటి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలపోచయ్య, జిల్లా నాయకులు పాల్గొన్నారు.



## ఓటు హక్కును వినియోగించుకోవాలి

**తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో కళ ప్రదర్శన**

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** జిల్లా వ్యాప్తంగా ఓటు హక్కు వినియోగంపై తెలంగాణ సాంస్కృతిక సారథి ఎడమల శ్రీధర్ రెడ్డి కళాబృందం కళ ప్రదర్శనను ఇస్తోంది. అందులో భాగంగా మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని రాళ్లబావి వద్ద తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తమ కళా ప్రదర్శనను ప్రదర్శించారు.ఆటపాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటు హక్కు మన అందరి హక్కు అని, రాజ్యాంగం ద్వార కల్పించిన ఓటు హక్కును భారత దేశంలోనీ పౌరులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఓటర్లు విధిగా తమ ఓటు హక్కు వినియోగించుకొని రాజ్యాంగ బద్దంగా వ్యవహరించాలని ఆట పాటల ద్వారా కళ ప్రదర్శనను ఇచ్చి ప్రజలలో ఓటు హక్కు పై ప్రజలకు అవగాహనను కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సాంస్కృతిక సారధి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎడమల శ్రీదర్ రెడ్డి,ఉపాధ్యక్షులు శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, వంతడుపుల గణేష్, గుగ్గిళ్ల పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.